నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
నాగర్‌కర్నూల్
గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES



అచ్చంపేటలో సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

సెంటర్ స్ప్రెడ్‌లో..

# ప్రగతిపథంలో నల్లమల

- పల్లెపల్లెకూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు
- స్వరాష్ట్రంలో తొలిసారి ముద్దాడిన కృష్ణమ్మ
- సాగు, తాగునీరు, విద్య, వైద్యంలో ముందడుగు
- నాటి ఎన్నికల హామీలు నిజం చేసిన సీఎం కేసీఆర్
- అచ్చంపేట లిఫ్టుతో మరో కోనసీమగా మారనున్న ప్రాంతం

సెంటర్ స్ప్రెడ్‌లో..



అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన దృశ్యం (ఫైల్)

తాగేందుకు దొరకని గుక్కెడు నీళ్లు.. అంతంత మాత్రంగానే విద్య, వైద్యం.. చిన్న రోగాలకే ప్రాణాలు పోయే దౌర్భాగ్యం.. రోడ్డు లేని గ్రామాలు.. వంతెనలు లేని వాగులు.. కరెంటు లేక కమ్ముకునే చీకట్లు.. ఇలా చెప్పకుంటూ పోతే సమైక్య పాలనలో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఒరిగింది శూన్యం. కానీ ఇదంతా గతం. గడిచిన పదేండ్ల కాలంలో అచ్చంపేట పరిస్థితి మారింది. పల్లె జనాల్లో బతుకు మార్పు కోసమే తెలంగాణ ఆవిర్భవించింది. ఉద్యమ పార్టీ మొదటిసారి గద్దెనెక్కడం.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితులన్నీ మారుతున్నాయి. ఎవరు అవునన్నా.. కాదన్నా అచ్చంపేట నియోజకవర్గానికి ఎంజీకేఎల్ఐ ద్వారా సాగునీరు అందడంతో కొన్ని మండలాలు పాడి పంటలతో పచ్చబడ్డాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సారథ్యంలో నల్లమల ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది. అచ్చంపేట లిఫ్టుతో నియోజకవర్గం సస్యశ్యామలమై మరో కోనసీమను తలపించడం ఖాయం.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/అచ్చంపేట, అక్టోబర్ 25



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

- వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం
- విలువలకు తిలోదకాలు ఇస్తున్న కూచకుళ్ల దామోదర్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

8





ముస్తాబవుతున్న ప్రజాఆశీర్వాదసభా వేదిక

- వనపర్తి, అచ్చంపేటలో ప్రజా ఆశీర్వాద సభలు
- గులాబీ బాస్‌కు స్వాగతం పలికేందుకు పక్కా ప్రణాళిక
- జనసమీకరణ చేపడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, విప్ గువ్వల బాలరాజు
- సీఎం కేసీఆర్ రాకతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ వేడి
- 'కారు' జోరుకు కొట్టుమిట్టాడుతున్న 'హస్తం' పార్టీ
- అభ్యర్థులెవరో తెలియక 'కమలం' నేతల్లో గుబులు

పాలమూరు జిల్లాలో గులాబీ బాస్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటించనున్నారు. అచ్చంపేట, వనపర్తి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభల్లో గురువారం సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. అభివృద్ధి ప్రదాతకు ఘనంగా స్వాగతం పలికేందుకు బీఆర్‌ఎస్ నేతలు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అచ్చంపేటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జనసమీకరణ చేసేందుకు కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండలాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి సభకు లక్ష మంది వరకు తరలించాలని సూచనలిచ్చారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన చేపడుతుండడంతో రాజకీయాలు వేడెక్కాయి. బీ ఫారం అందుకున్న అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు 'కారు' జోరుకు తట్టుకోలేక కొట్టుమిట్టాడుతున్నారు. ఆ పార్టీ నేతల నుంచే అసమ్మతి సెగలు తగులుతుండడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. కాగా, అభ్యర్థులెవరో తెలియక కమలం పార్టీ నేతల్లో గుబులు మొదలైంది. ఎవరికి వారు తాము పోటీలో ఉంటామని ప్రకటించుకుంటుండడంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎవరికి మద్దతివ్వాలో తెలియక అయోమయంలో ఉన్నారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# నేడు పాలమూరుకు దళపతి



## సంక్షేమాన్ని చూసే బీఆర్‌ఎస్‌లోకి..

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన 'చింతలపల్లి' వర్గీయులు

8

## 28న శ్రీశైలం ఆలయం బంద్

- మధ్యాహ్నం 3:30 గంటల వరకే భక్తులకు అనుమతి
- 29న 5గంటల నుంచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ

8